నర్తకి

[కథ]

శ్రీ లక్కరాజు ఆనంద్

కృష్ణతాలూకుల చలువపందిరిమీదనుంచి నల్లని గాలి వస్తున్నది. పందిరిక్రింద నివాసీలు పరుపబడ్డాయి. నివాసీల మీదుగా నున్నతుర్పీలు, బల్లలు అమర్చబడినూన్నాయి

సాయంత్రం 5 గం. అయింది. వింతివింత మనుష్యులు రంగురంగులుగుడ్డలతో కాలర్లు, నెక్ టైలు, బోటులు, సులోవచాలు ఇత్యాది వాగికి శోభనూకిమియిన నవ్యపానాలను సన్దర్శనంటూ గృహస్థుగారి సగౌరవమయిన యాతిథ్యాన్ని స్వీకరించుతూ, ఒక్కొక్కరే కుర్చీలమీద, కుర్చీలమీద, నివాసీలమీద జాగీరు లవుతున్నారు.

యువ్యుస్నేహితు డయిన రాంనేట్ నుంచి తెండుకోజాలక్రితమే మాటుకు పెండ్లికి ఆ మోవనము పిలుపు లొకటిమీ దొకటి వచ్చి పడుటచేత బ్లర్కపోతే బాగుండదని, యమితమైన శ్రమపడి పార్టులగంటలనుండి టాయిలెట్ చేసికొంటూ తృప్తిపరక, యింట్లోకి, బయటకి తిరుగుచున్న మాధవషుకుల్ ఆలుగుపాలి తన అందాన్ని అద్దంలో చూచుకొని రాంనేట్ భవనానికి బయలుదేరాడు పికారుగా, కాలినడకనే.

రాంనేట్ ఇంట్లో 8 గం.లకు పాటకచ్చేరీ, 7 గం.కు నృత్యము. స్నేహితుడింట్లో పెండ్లయితే పెత్తెవానికి లోటేముంటుంది? షుకుల్ సాంగానూ గాలిపోలుగుంటి ఈపోలులోనో, ఈపోలులోంటి ఆపోలులోకి తిరుగుతున్నాడు. షుకుల్ ఏకో పనిమీద వాకిట్లోకి వచ్చాడు. ఇంతలోకే ఒక గుర్రపుబండి వచ్చి ఆ మేడముందు రాగింది దానిలోనుంచి 18 ఏండ్ల అమ్మాయి దిగుతూ నున్నుల్లో మంచున్న షుకుల్‌ను చూచి "రాంనేట్ గారి ఇల్లదేనాండి?" అని అడిగింది.

షుకుల్ ఆ అమ్మాయివంక తెల్లబోయి జూస్తూ తల ఆడించాడు అవునని "రాంనేట్ గారున్నారా?" అని అడిగింది ఆ అమ్మాయి బండివాడికి బాడిగిస్తూ.

షుకుల్ కొంచెం తెప్పరిల్లి: "ఉన్నారండి. ఆయనతో మీరు మాట్లాడాలా?" అని అడిగాడు.

ఆ అమ్మాయి "ప్రస్తుతం ఏమీ అవసరం లేదు లెండి" అని చిరునవ్వుతో లోపలికి దారితీసింది.

షుకుల్ ఆమె ఎవరో, ఏమిటో తెలుసుకుందామని నిర్ధారణచేసేటప్పటికి ఆ అమ్మాయిబండివాడు, ఆస్థలాన్ని వదలి అరగంట అయింది. ఇంక చేసేదేమున్నదని లోపలికి వెళ్లాడు ఆలోచించుతూ. పాటకచ్చేరికి ఇంకా జనం వస్తూనేయున్నారు, ఆరంభించి గంటయిరుప్పటికి. షుకుల్‌కు ఏమి చెయ్యాలో తోచలేదు. మునపటికన్నా ఎక్కువగా అక్కడికీ, ఇక్కడికీ తిరిగినా తోచక, బాగా భరించలేక రాంనేట్‌తో కొందరపడున్నదని, లేపుతప్పక వస్తానని చెప్పి, బప్పించి కబగబ ఇల్లు చేరుకున్నాడు.

ఇంటికి వెళ్లినా ఏమీ తోచలేదు. కునికిపాట్లు పడుకున్న డ్రైవర్ని లేపి పెట్రోలు ఖర్చుకూడా వెరతియ్యకుండా ఊరి నోపాగి ప్రదక్షిణం చేసి వచ్చాడు. డ్రైవరు లోపల తిట్టుకుంటూ కారును మెడ్డులోకి తీసికెళ్లాడు.

షుకుల్ ఆరాత్రంతా ఇంట్లోవాళ్లమీద చీకాకుపడ్డాడు. మళ్లీ ద్వితీయప్రదక్షిణానికి పూనుకున్నాడు కాని పెట్రోలు లేక విరమించాడు.

తెల్లవారింది. షుకుల్ తొందరగా కాలకృత్యాలు తీర్చుకొని, డ్రైవరయిన కారుతీసి తొనిరమ్మని, నిన్నటికన్నా ఇంకోగంట అధికం టాయిలెట్ చేసికోటానికి వచ్చింది కారులో బయలుదేరాడు రాంనేట్ భవనానికి.

వాకిట్లో కారాపి లోపలికి వెళ్లుతుండగా నిన్నటమ్మాయి తొందరగా వాకిట్లోకి వచ్చి 2,3 నిముషాలటూఇటూ చూచి మరల లోపలికి వెళ్లబోతోంది

నిన్నటివలెనే మాట్లాడాలా ఒద్దా అని తర్కవితర్కాలు చేస్తూ కూర్చుంటే, ఆ కాస్త ధాన్య పోతుందేమోనని, నిన్న అరగంట చర్చ ఫలితంగా మాట్లాడుదాం అని చేసిన తీర్మానమే, ఇవ్వాళకూడా రాకపోతుందా? అని ఆలోచించి, ధైర్యం తెచ్చుకొని:

"దేనికోసమండీ చూస్తున్నారు?" అని అడిగాడు జంకుతూనే. ఆ అమ్మాయి చిరునవ్వుతో "పట్టలపాపకు వెళ్లుదామని, ఏదయినా టాస్కేనేగా, నువ్వుపుబండో ఇటు వస్తుందేమోనని చూస్తున్నాను. ఇంట్లో నేటు గారుగాని, సేవకులుగాని లేరు—" అని గబగబ ఆగకుండా చెప్పింది.

షుకుల్ కొంచెంసేపు ఆలోచించి:

"మీ కిష్టంతరం లేకపోతే నా కారులో మిమ్మల్ని తీసికెళ్తుతాను—రండి." అని మెల్లగా అనెను, కాస్తుతెలుపు తెరుస్తూ. ఆ అమ్మాయి మామూలుగా ఇటుచూ, చేరిస్థితుల్లో అందరూ, ముఖ్యంగా ఆడవాళ్లు చూసే బెట్టుపరి లాంఛనంగా చూచి కారులో వెనకాలసీటులో కూర్చుంది.

షుకుల్ ఆమెతో "ముందరగా కారును ఇంటికి తీసికెళ్లమని చెప్పుతాను. ఎంగు కంటే బజారులు ఈపాటికల్లా ఇంటికితీసికొని వస్తుంటాయి. అని మాటాడుకోకపోతే నష్టం వస్తుంది పైగా మా ఇల్లు చూడ్డుగాని, బజారుకు వెళ్లడం కొంచెం ఆలస్యమవుతుంది. క్షమించండి" అని చెప్పెను.

ఆ అమ్మాయి దాని కేమీ అభ్యంతరం చెప్పలేదు.

కారు పోవుచుండెను. షుకుల్ ఆ అమ్మాయితో సంభాషణలోకి దిగెను.

"మీ పేరేమిటో అభ్యంతరం లేకపోతే చెప్పండి"

"దాని కేముంది లెండి మాది పూనా"

"ఓహో-అల్లాగా; అయితే మీ పేరు?.."

"జమ్నా"

"చాలా బాగుంది. మీ తండ్రిగారు ఏమి చేస్తూంటారు?"

"3 సిగరెట్లు ఫ్యాక్టరీలున్నాయి రత్నాల వ్యాపారం చేస్తూంటారు"

"అయితే..... .....మీకు..... వివాహమయిందా.....?"

ఆ అమ్మాయి సిగ్గుపడి "...లేదు..."

"మీరు ఏంచేస్తూంటారు?" ఆ అమ్మాయి అడిగింది.

"నాకూ 2 జనపవార మిల్లులు; 8 బంగారపుపాపు లున్నాయి" ఇంతలోకే షుకుల్ ఇంటికుందర కా రాగింది.

షుకుల్ చుందర దిగి "మా ఇల్లుచూడ్డుగాని రండి" అని వెనకసీటుదగ్గిన్న కారు తలుపు తీశాడు.

ఇద్దరూ లోపలికి వెళ్లారు.

షుకుల్ ఇల్లంతా చూపించి తాను విశ్రమించే గదితాళం తీసి ఆమెను లోపలకు తీసికెళ్లాడు. షుకుల్ ఇల్లు పెద్దమేడ. మామూలుగా కథలువ్రాస్తూ పెద్దపెద్ద మేడలను గురించి అతిశయోక్తిగా వర్ణించుకూ వ్రాస్తారు చూడండి!—అదిగో, ఆ పక్కన్నే ఉన్నది. షుకుల్ ఇల్లంతా. ప్రత్యేకంగా ఆగదిలో చాలా బాగుంది. దానిలోనే నిలువగల వస్తువులు షుకుల్ దాచుతాడు. ఇద్దరూ వెళ్లి కుర్చీలో కూర్చున్నారు. షుకుల్ అక్కడున్న ఇంపుపెట్టెల తాళాలు తీసి వాటిల్లోన్ని నిలువగల బంగారు ఆభరణాలను, తదితరమైన 'నిలువగల, అందమైన వస్తువులను చూపిస్తున్నాడు. ఇంతలోకే జవానువచ్చి "మీకోసం మెవరో కారులో వచ్చారండి" అనెను. షుకుల్ తొందరగా లేచి "కొంచెంసేపులో వస్తాను. క్షమించండి" అని వెళ్లాడు.

కొంచెంసేపులో తిరిగి వచ్చి "చాలా ఆలస్యమయినట్టుంది. లెటర్సు చూచుకొనేటప్పటికి చాలాకాలమయింది. మరేమీ అనుకోకండి" అని చెప్పి ఇంపుపెట్టెలకు తాళాలు వేసి ఆ అమ్మాయితో కూడా కారులో కూర్చుని బట్టలపాపుకు వైలు దేశాడు. 5 నిముషాలలో పూరిలోకల్లా పెద్దదయిన బట్టలపాపుముందు కారాగింది ఆ పాపుకారు షుకుల్‌ని, ఆ అమ్మాయిని దాటి తొందరగా లేచివచ్చి లోని కాష్యోనించి కుర్చీలు తెమ్మని బాయ్‌లమీద కేకవేసి వాళ్లనిద్దరినీ కుర్చీలమీద కూర్చోబెట్టాడు.

ఆ అమ్మాయి "కొత్తరకం చీరలు మీ దగ్గరఉంటే తెప్పించండి" అనెను. ఆ పాపుకారు కొత్తచీరలు లేకనుండి? ఇప్పుడు వచ్చుచున్న కొత్తచీరలన్నీ "(గృహలక్ష్మి, భాగ్యలక్ష్మి, నయాసంసార్ ఇత్యాది చీరల పేర్లన్నీ కాఫీహోటలు అయ్యగారు మించి గడగడా చదివి") ఉన్నాయండి" అని సమాధానంతో "ఇవ్వాళ వచ్చిందే, ఆ బేలులోని చీరలనుపట్టుకురా, అర్జెంటుగా—" అని చెప్పెను.

ఆ సమాధాన పొద్దుటినుంచీ చూస్తున్న పద్దుల పుస్తకం బాధ తిప్పింది గదా అని సంతోషిస్తూ, అది అక్కడపడేసి, అటు ఇటు 4 సార్లు పరిగెత్తి, చివ్వరకు దుమ్ము, బూడ్దా, దులుపుతూ ఒకమూలనుంచి ఒక మూట అతికష్టం మీద లైటుకు లాగి దానిలోని చీరలను తెచ్చి ఆ అమ్మాయికి చెప్పెను.

ఆ అమ్మాయి "ఇవ్వేమి చీరలండీ! ఎప్పుడో పురాతనకాలంనాటివిలా గున్నాయి. ఇప్పటి Fashion కు తగ్గట్టుగా లేవు" అని కొంచెం మొగము చిట్లించెను.

అంతవరకు నల్లరాతిగ్రహంలాగా కూర్చుని ఊరికే సుమాస్తాలమీద కేక లేస్తున్న పాపుకారుగారు ఇక ఊరుకుంటే లాభం లేదని తనుకూడా నెమ్మదిగా లేచి గుమాస్తాలతో గలసి పాపులో ఉన్న చీరలన్నీ చూపించి "ఇదెక్కడి బేరంరా బాబూ" అని అనుకొనుచుండెను.

చివ్వరకు ఆ అమ్మాయి 6 చీరెలు ఏరి వాటిఖరీదు చెప్పమనెను. పాపుకారుగారు ఖరీదుల పుస్తకం తిరగేసి 480 రు.లని మొత్తం తేల్చెను.

ఆ అమ్మాయి డబ్బు ఇయ్యబోయి చేయి జేబులో పెట్టుకొని మాచి ఖంగారుగా అమ్మాయిని మెల్లగా సమీపించి సంభాషణ చేసి పన్నతీ దాని రంగులంతా తొందరలో మర్చిపోయానూ అని, పాపుకారుతో "మీరు ఈచీరెలను విడిగా పెట్టించండి. నేను ఇంటికి వెళ్లి కిడబ్బు పంపుతాను. ఈ చీరెలు పంపండి" అనెను.

షుకుల్ ఇదిమాని "డబ్బు కేమిలెండి. మీరు ఆచీరెలు తీసికొండి నేను డబ్బిస్తాను. అంతగా అయితే దాన్ని....."

అని చెప్పుచుండగా పాపుకారుగారు ఇక ఫరవాలే దనుకొని "మరేమీ ఫరవాలేదులెండి. మీబ్బెకిక్కడికి పోతుంది? చీరెలు తీసికొండి"డ నెను.

ఆ అమ్మాయి చిట్టచివ్వరకు చీరలమూట తీసికొని కారులో కూర్చున్నది. షుకుల్ "మీనుమూస్తాను పంపండి మా పాపుకు డబ్బిస్తాడు." అని ఒకకాగితంమీద వ్రాసియిచ్చి డ్రైవరుతో కారును రాంనేట్ గారియింటికి పోనిమ్మనెను.

కారులో షుకుల్ ఆ అమ్మాయితో "మర్చిపోయానూ! మాపాపుకు వస్తారా క్రొత్త ఫామన్సులో వగలున్నాయి. మీకు నచ్చుతాయేమో"నని పాపుకారుగారిలాగ జాబితా చదువబోయి అలవాటు లేకపోవటంచేత ఫెల్యూరు అయ్యాడు.

ఆ అమ్మాయి "ఇప్పుడు ఒద్దులెండి" అని చెప్పి నవ్వెను. షుకుల్ ఎందుకు నవ్విందో అర్థంగాక తెల్లబోయాడు. కారు రాంనేట్ ఇంటిముందాగెను. ఆ అమ్మాయి ముందుగా కారుదిగి "మీరు సాకు చాలాసహాయం చేశారు. సంతోషం. మీడబ్బు ఇప్పుడే ఇస్తాను. ఉండండి" అని లోనికి పోవుచుండెను. షుకుల్ ఆ అమ్మాయిదగ్గిర డబ్బు అప్పుడు తీసికోటం దగ్గరకు లోపని "ఇప్పుడు డబ్బేమీ అవసరంలేదు లెండి. తరువాత నూచుకోవచ్చు" అని జవాబుకు ఎదురు చూడకుండా కారెక్కి పాపుకేగెను. షుకుల్ అక్కడ కూర్చుని ప్రొద్దునుంచీ జరిగిన విషయాలను నెమరువేస్తూ మధ్యాన్నమదాకా కూర్చుని ఆకలవుట ఇంటికి వెళ్లి భోజనము చేసి, కొంచెంసేపు విశ్రాంతి తీసికొని 5 గం.ల కల్లా మునపటికన్నా టాయిలెట్‌కు ఇంకోగంట వెచ్చించి రాంనేట్ గారి యింటికి వచ్చెను.

రాంనేట్ మేడమీద గదిలో కూర్చుండి వ్రాసికొనుచుండెను. షుకుల్‌ను చూడగనే "కూర్చోండి. నిన్నటించి, మళ్లీ రాలే దేమండి?" అని అడిగెను. షుకుల్ ఏదో పంటి సాకు చెప్పి, మాటవరసకు అడుగుతున్నట్టు నిన్న సాయంత్రం వచ్చిన అమ్మాయి ఎవరండీ? అని అడిగెను. రాంనేట్ కొంచెం మాలోచించి, "ఆ! ఆ అమ్మాయా? ఆమెకు నర్తకి. పెళ్లికి నృత్యానికై పిలిపించాను. నృత్యంమీద డబ్బు సంపాదించుతూ యుంటుంది. సినిమాలోకూడా నృత్యం చేసినట్టు జ్ఞాపకం" అని ఏకధోరణిగా చెప్పెను.

ఇది వినగనే షుకుల్ ముఖము వివర్ణతి చెందెను. "పెద్దింటి అమ్మాయి అనుకున్నాను. పొరపాటే," అని అనుకొని సందేహం తీరక "ఆ అమ్మాయితండ్రి పూనాలో వర్తకం చేస్తాడని ఎవరో చెప్పా" రనెను.

రాంనేట్ నవ్వి "ఎవరు చెప్పారండీ! మీకు ఇది? ఆ అమ్మాయికి తల్లిదండ్రులు లేరు. ఒకవేళ ఉన్నా వర్తకం చేసి ధనము సంపాదించుతూ ఉంటే ఆ అమ్మాయి నృత్యం చేసికొని జీవించడం ఎందుకు?"

షుకుల్ మరి మాటాడలేదు విషయాన్ని. విమర్శనదనంతో లేచిపోతూ "ఆఅమ్మాయి ఇప్పుడు మీ ఇంట్లోగదిలో బస?" అని అడిగెను.

రాంనేటు కొంచెం ఆశ్చర్యంతో "లేదండి. ఆ అమ్మాయి మధ్యాన్నమే ఆమె వూరు వెళ్లింది" అని చెప్పి మరల వ్రాసికొనుచుండెను. షుకుల్ ఇక అక్కడ నిలువలేక కారులో కూలబడి ఇంటికి జేరుకొని విశ్రాంతి తీసికొనుటకై మామూలుగదిలోకి వెళ్లి కూర్చుండెను. గుమాస్తాలు వచ్చి ఆనాటి అమ్మకము, కొనుగోలుపుస్తక మిచ్చి సెలవు తీసుకొని వెళ్లిరి. షుకుల్ జమ ఖర్చులు చూచుటకై ఇనుపపెట్టెలు తీసి అందులోనివాటిని తీసి చూచుకొనుచుండెను. చివ్వరకు నగలపెట్టె తీసి చూచెను. దానిలో నిలవబంగార మేమీ లేదు!! ఖంగారుగా అన్ని పెట్టెలు చెతకెను. కాని బంగారయుకు బదులుగా 2 వేల రూపాయ తదితర వస్తువులు కనబడలేదు. అప్పటికి షుకుల్‌కు ఈనాటక మర్థమైంది.

ఎంతనష్టం!! ఎంతమోసం!! 5 వేల రూపాయల బంగారము. 2 వేల రూపాయల ఇతర సామానులు— 480 రుల చీరెలు— పాపం— 7480 రు. నష్టం.

కొంచెం చనువు తీసికొని ఆ అమ్మాయితో కొన్ని గంటలు తిరిగినందుకు 7480 రు. ఫీజుక్రింద సమర్పించిన ట్టయింది! తరువాత షుకుల్‌కు మరికొంతరు స్నేహితులవద్దనుండి పాటకచ్చేరీలకు, నృత్యసభలకు ఆహ్వానములు వచ్చెను, కాని షుకుల్ ఆ పరిసరాలకన్నా పోలేదు! అటువంటి అడవాళ్లతో అంతకన్నా మాట్లాడలేదు!

కొన్నిరోజులతరువాత షుకుల్ వ్యాపారనిమిత్తమై బొంబాయి వెళ్లుతూ దారిలో ఓస్టేషనులో దిగి రెట్టరెంటు రూమ్‌లోకి పోతూ Ladies compartment లో నుంచీ Ladies waiting room లోకి పోతున్న, కొంచెం పరిచయభాగ్యానికి 7480 రు. బిల్ చేసిన ఆఅమ్మాయిని చూచి తెల్లబోయాడు. షుకుల్‌కు ఏమి చెయ్యటానికి తోచక తర్కవితర్కాలతో కాలం వ్యర్థపుచ్చక...ఆ అమ్మాయిని మెల్లిగా సమీపించి సంభాషణలోకి దిగెను. ఆ అమ్మాయి షుకుల్‌ను గుర్తుపట్టలేదు కాని ఎవరో భాగ్యవంతుడను కొన్నది.

"మీ పేయూరో అభ్యంతరం లేకపోతే చెప్పండి"

"దాని కేముంది లెండి. మాది పూనా."

"ఓహో-అల్లాగా; అయితే మీ పేరు....."

"జమ్నా"

"చాలా బాగుంది. మీతండ్రిగారు ఏమి చేస్తూంటారు?"

"2 సిగరెట్టు ఫ్యాక్టరీలున్నాయి. రత్నాలవ్యాపారం చేస్తూంటారు."

"అయితే..... మీకు ..... వివాహమయిందా?

ఆ అమ్మాయి సిగ్గుపడ్డది. "...లేదు..."

"మీరు ఏంచేస్తూంటారు?" ఆఅమ్మాయి అడిగింది

"నాకూ 2 జనపవారమిల్లులు 3 బంగారపుపాపు లున్నాయండి"

"మా ఇల్లు చూడ్డుగాని రండి" అన్నాడు షుకుల్.

ఆ అమ్మాయి ఖంగారుపడ్డది.

షుకుల్ "ఇంకా కొంచెంసేపు చనువుగా నుట్లాడితే మళ్లా 7480 రు. బిల్ చేస్తారేమో? ప్రస్తుతం డబ్బుకూడా లేదు యుద్ధం మూలంగా" అని పెద్దగా నవి "నమస్తే" అని గబగబా ఆహడావుడిలో రెట్టరెంటురూమ్ నూట మర్చిపోయి రైలుదగ్గరకు వెళ్లాడు తిరిగిచూడకుండా...జనాలుకు ఆగకుండా పూనుకోగు, ఆది గొప్పదన్నట్టు!

ఈవారము మీరల్లు పేరుపొందినవారు కూడా మిమ్ము గమనించుదురు. మీ ప్రజ్ఞ వృత్తివ్యాపారాలలో వినియోగించడానికి అవకాశాలుండవు. అందుచేత తాత్కాలికంగా మనోజనస్సుకూ, నిరాశకూ అవకాశాలు కలుగుతవి. ప్రయాణం 10,11 లో లాభకరం. 8,9 శుభవార్త, 12,13 అశ్రద్ధితలకొప్పి.

మీనం

(పూర్వభాద్ర 4 పాదం, ఉత్తరభాద్ర, రేవతి)

లగ్నంలో కుజుడు పంచమంలో వుండే లగ్నాధిపతిచేత చూడబడుటంవల్ల సుఖాన్నే కలిగిస్తాడు. అందుచేత ముందుముందు కార్యాలు జయప్రదం అయ్యేయనా చనలుసైన్. ప్రయాణం వారాంతంలోకాని సాగదు. వృత్తివ్యాపారాలు ధైర్యముతో సాగిస్తారు కాని ఫలితం త్వరకు తగినట్లు కలుగదు. నరువు, పారస్వతియత్నం నిర్విఘ్నంగా నెరవేరుతవి. కొంత పట్టువల అవసరం.- 10,11 శుభవార్త.

ఈ వారపు శుభాశుభాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

జూన్ 7 వ తేదీ మొదలు జూన్ 13-వ తేదీ వరకు

[లగ్నఫలములను జన్మలగ్న చంద్ర (గోచార) లగ్నములననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన ప్రమాణములుగ నెంచరాదు].

గ్రహస్థితి

రవి, బుధ, శనులు (వృషభం) చంద్రుడు (కటక, సింహ, కన్యలు) కుజుడు (మీనం) గురు, శుక్రులు (కటకం) 7. రవి, శని (పూర్వ. శ) 13 చంద్రకుజులు (అభిజిత్తు)

ధరలు

(ఈధరలు గ్రహబల వీక్షణల ననుసరించి వ్రాయబడినవి. కేరలము అనుసరణీయములు కావు)

పట్టు, ఉన్ని, ప్రత్తి (జారిల్లా) నూలు

పట్టు కొంచెము తగ్గును. ప్రత్తి, నూలు వ్యాపారము మిగుల ప్రోత్సాహకరము కాదు. మార్కెటు పరిస్థితులను మిగుల జాగ్రత్తతో గమనించియుండుట అవసరము.

బంగారు - వెండి

11 వరకునూ చలామణి తాత్కాలికముగ తగ్గి మరల 12 నుండియూ ప్రోత్సాహకరముగ నుండును. 10. 11 కొంచెం లాభకరము.

వాటాలు

చలామణి ప్రోత్సాహకరము కాదు.

ధాన్యములు - ఆహారవస్తువులు

వివిధప్రదేశములయందు ధరలు పరకకు లుగ నుండును. పొట్లుధాన్యములు కొంచెము తగ్గుటకు అవకాశము కలదు. మూసివస్తువులు (పేయకనగ, అనిశె మొ॥) కొంచెము హెచ్చును. మసాలావస్తువులు కొంచెము హెచ్చును.

శుభముహూర్తములు

9 తేదీ జ్యేష్ఠశు॥ షష్ఠి బుధవారం రాత్రి 1 గం॥ 10 ని॥ లకు శుభానక్షత్రయుక్త కుంభలగ్నమునకు వివాహమునకు రహితము.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలోకూడా 11 వరకు మీస్థితి ప్రోత్సాహకరం అనడానికి లేదు. ముందు పనులు నక్కగా విమర్శించండి వృత్తి వ్యాపారాల్లో ముందుకు వెళ్లకండి. మీ లోపాలు మీకు తెలిసికూడా కాని పరిస్థితుల్లో చిక్కుకొని పరితపిస్తూయుంటారు. ఏమీ త్వరపడక మీ అంతరాత్మ సూచించినటుకాని, మీ మేలుకోరే మిత్రుల సలహా ననుసరించి కానీ నడుచుకోవడం మేలని కన్పిస్తుంది.

9 శ్రమ. 10 ఉద్రేకం. 12 13 యత్నజయం

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈవారంలో లగ్నంలో, తమలాభాల్లో గ్రహబలం. మీరు మీకోరికలను కార్యరూపంలో వుంచడానికి, వృత్తివ్యాపారాల్లో సమయాన్ని గమనించి ముందుకు వెళ్లడానికి అనుకూలిస్తుంది. ప్రయాణం మాత్రం సాగడంకష్టం. ధైర్యంతో ప్రతికష్టాలనుఎదుర్కొని కలుగుతాను. ఉద్యోగంలో సంతోషం కలుగుతుంది. కుటుంబ ఆర్థిక స్థితులు మేలుగావుంటవి. స్వేచ్ఛ్యలేమక్ ఆసుండి.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ వృత్తి వ్యాపారాల్లో సామాజిక, సాంఘిక, కుటుంబ పరిస్థితుల్లో తాత్కాలిక ఆటంకాలూ, కార్యవిలంబం కలిగినా పట్టువలతో ధైర్యాన్ని వదలకుండా శాంతిం కలిగి జరుపుకోవడం అవసరం. ఇతరుల సలహా ఏమాత్రం పాటించవద్దు. ప్రయాణం అనుకున్నట్లు సాగదు. ఆర్థిక స్థితి మేలుగానే ఉంటుంది. కాని పెట్టుబడులలో జాగ్రత్త అవసరం. ముఖ్య కార్యక్రమం 11 లోపుగా ముగించుకోండి.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో మీ లగ్నంలో శుభగ్రహ సంబంధం ఎక్కువగా వున్నా వ్యాపారం, స్పెక్యులేషన్ మొదలగువాటిల్లో మెలకువ కలిగి యుండడం అవసరం. సామాజిక, సాంఘిక కార్యాలవలన ఉత్సాహంతోనే సాగిస్తారు. మనస్సులో శుభకార్య సంకల్పం కలుగుతుంది బంధుమిత్రులతో ఉల్లాసంగా కాలం గడుపగలుగుతారు. ప్రయాణం 7, 8 లాభకరం. ముఖ్యపరిష్కారాలూ నూతనయత్నం 8, 12, 13 లలో లాభకరం.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈ వారంలో లగ్నస్థానంలో గురు శుక్రులున్నా శుభసంబంధంచేత యత్నికార్యము కూలతకలుగుతుంది. అష్టమాధిపతి గారకుడుమాత్రం మనస్సు వికారం కలిగించటానికీ, సమయంలో ఆటంకానికీ, ఇతరుల సలహాలవల్ల తప్పు మార్గం త్రొక్కడానికీ అవకాశాలు కలిగిస్తాడు. నిబ్బరంతో అనవసర భయాలకు లోనుకాక ముందుకు పొండి. మేలు కలుగుతుంది. ప్రయాణం, ముఖ్యపరిష్కారం. 10.11 లాభకరం.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో ముఖ్యంగా 11 దాకా మీరు నిశ్చయించి ప్రయత్నించిన కార్యాల్లో ఏమీ ఆటంకాలు కలుగవు. అరమనసుతో మాత్రం ఏపనికీ పూనుకోవద్దు ప్రయాణసంకల్పం 12 13 లో తప్ప అనుకూలంగా వుండును. వృత్తి వ్యాపారాలూ ఉద్యోగం ఎక్కువలాభకరం కాకపోయినా ఉత్సాహంతోనే సాగిస్తారు. పవిత్రోన్నేశ్యలు నెరవేరుతవి.

తుల

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 12. 13 లో తప్ప ముఖ్యరంగాల్లో అంతా మీలక్ష్యం గుర్తితప్పకుండా యుంటుంది. వృత్తివ్యాపారాల్లో ప్రోత్సాహం, సంఘంలో మర్యాదా, సామాజిక కార్యాల్లో ప్రోత్సాహం కలుగుతుంది. ప్రయాణం 11 లోపుగానే ముగించుకొనడం మేలు. ముఖ్య పరిష్కారాలూ, నూతనయత్నం 12, 13 లో మాత్రం తలపెట్టవద్దు.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో కేంద్ర కోణాల్లోనే గ్రహబలం అంతావున్నా ముందు పరిస్థితుల్లో ఏమీ సడుచుకోవాలో స్థిరపరచుకోలేకపోతారు. సప్తమంలో శని, బుధులు ఉదయం మీ క్రొత్త వ్యాపారాల్లో కొంత ప్రోత్సాహం, కొంత నిరుత్సాహం కలిగిస్తుంది. మీ అనుభవాన్నీ, ప్రజ్ఞనూ, వినియోగించందే ముందుకు పోలేకపోతారు. ప్రయాణం ఆసక్తుంది. నూతనయత్నం 9 తర్వాత సాగించండి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈవారంలో 11 దాకా ముఖ్య కార్యక్రమంలో వృత్తివ్యాపారాల్లో మీ ప్రజ్ఞ ఏమీ ఉపకరించదు. శాంతంతో ముందు పరిస్థితులను గమనించి నడుచుకోండి. మీరు యథార్థవాదులూ, గుణవంతులూ అయినా, అయినవారే ఆపాత్రాలు కల్పిస్తారు. ప్రయాణం ఆసక్తుంది. ఉద్యోగ నౌకరీలు సామాన్యంగా యుంటవి. స్వేచ్ఛ్యలేమక్ సాగదు.

మకరం

(ఉత్తరాషాఢ 2 3 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1.2 పాదాలు)

ఈవారంలో గ్రహబలం, వృత్తివ్యాపారాల్లో కుటుంబ వ్యవహారాల్లో మిగుల ప్రోత్సాహకరంగా వుంటుంది. 10 నుండి కొంత జాగ్రత్త అవసరం, అయినా కలిగే అవకాశాలు వినియోగించుకోవడం మీలో వుంటుంది. ప్రయాణం 8, 9 లోపుగా ముగించండి. 10,11 అజాగ్రత్త, అనారోగ్యం 12,13 ఇతరులపై అనుమానం.

కుంభం

(ధనిష్ఠ 3.4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1. 2.3 పాదాలు)

లోకం పోకడ్డిని, మీలో సుణం, యథార్థత, సేధాశక్తి, గమనిస్తూకూడా అవసరానికు

మీ కేశములను సంరక్షించుకొనుటకు మూలాధారము

మీ కేశములను సంరక్షించుకొను సాధనము మీవద్దనే యున్నది. కేశసౌందర్యమును పోషించి కేశముల నభివృద్ధి నేయుటకు అతిసులభమైనది, సహాయకారి యునది.

కామినియా నూనె (రిజిస్టర్డు)

కామిని నూనె ఈపని నెరవేరుస్తుంది ... మరచిపోరానిది ... ఈనూనెయొక్క సువాసన పేరుకు తగినట్లు విడిచిపెట్టలేనిది.

సీసా 1 కి రు 1/- 3 సీసాలు రు. 2-13-0 లు. వి. పి. ఛార్జీలు ప్రత్యేకము. ఒక అణా పోస్టుబిళ్లలుపంపిన శాంపిలు ఉచితముగా పంపబడును.

అటోదిల్బహార్ (రిజిస్టర్డు)

అత్తరుకు రాజు. సాధారణమగు అత్తరులవలెగాక అతిమనోహరమగు సువాసనకలది దీర్ఘకాలము నిలిచియుండు ఈసువాసనతో సాటిలేని అత్తరు. ఆల్కహాలు చేర్చబడలేదు ఒక్రాము సీసా అ. 14 లు వి. పి.అదనము. శాంపిలుకొరకు అ. 2 లు స్టాంపులుపంపుడు

సోలే ఏజంట్లు:

ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి 2.

భారతదేశ ప్రఖ్యాతసబ్బు

హాయి నొసగు వత్తి టాయిలెట్ సబ్బు సుపరిమళించి, మీ స్వదేశములో స్వర్గధామములో నీవిచిందాలా లేకుండా ఆరోగ్యముగాను, సౌభాగ్యముగాను యుండండి. వనస్పతితైలముతో తయారు చేసిన దాని పొందంటికరుసు అపాదమస్తకమంతటను పంపుకొనుము. సబ్బిచ్చిన చేత రత్నములకుకూడా శక్తిని, సౌభాగ్యాన్ని, పటిష్టతనను, అందాన్ని చేకూర్చి ప్రత్యక్షమగు టానికపలె పనిచేయును వత్తిని ఉపయోగించేటప్పుడు దానిలోని మృదువైన నురగం పని ముఖము మరింత అందం కలుగచేస్తుంది. ఈ పెద్ద సబ్బుయొక్క సువాసన అఖరుపారవరకు యుంటుంది. ప్రకటనలలో మాత్రమే కనపడకు యిరత సబ్బులంగుణములు వత్తి మీకు ప్రత్యక్షముగా నొసగును. ఇన్నివిధముల ప్రశస్తత వహించినప్పటికిని, దాని ఖరీదు మామూలుకంటు యెక్కువ ఖరీదుకాదు. కనుక మీ ఖరీదు మాపై పరీక్షలెందుకు? వత్తినే వినియోగించండి వాడుడు అది పాటలేని బిలుజనల స్వదేశీ సబ్బు.

వత్తి చిన్న అకారంలో కూడ దొరకును.

నెం. 1 . నెం. 2

'వత్తి' . శాండల్ లెంన(నిం)ఫ్యామిలీ టర్కిష్ బాత్ షేవింగ్ స్టిక్ షేవింగ్ 'లౌండ్'

నూటికి నూరుపాళ్లు పరిశుద్ధమైన వనము, జంతువులకొవ్వు చేరలేదనియు గ్యారంటీ యివ్వబడినది.

Godrej Vatni

గోద్రెజ్ వత్తి

(మార్కెటుమీయొక్క)

టాయిలెట్ సబ్బులు

గోద్రెజ్ అండ్ బోయ్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్ బొంబాయి (3, ఇండస్ట్రీస్)